# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 230 | వరంగల్ | శనివారం, 06 జూన్ 2026 | పేజీలు : 02




## తెలంగాణ ఆత్మగౌరవం కోసమే కేటీఆర్

- కడియం వ్యాఖ్యాలను కౌంటర్ ఇచ్చిన మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య

2 లో

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ధాన్య కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి
- పోతన అభివృద్ధి పనులపై సమీక్ష
- జిల్లా కలెక్టర్ కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మరోసారి చొరవ చూపారు. ఈ క్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కిషోర్ ఝా ని స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పాలకుర్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎంతోకాలంగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు త్వరగా ఇళ్లను అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పాలకుర్తి మండల కేంద్రంలో ప్రతిపాదిత మినీ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన స్థల సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఎమ్మెల్యే కోరారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు మినీ స్టేడియం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామీణ ప్రాంత యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడానికి ఇది దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. దేవరుప్పుల మండలంలో ప్రతిపాదిత గోదాం నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ పనులను పూర్తి చేసి ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక పంపించాలని కలెక్టర్ ని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని భద్రంగా నిల్వ చేసుకునేందుకు గోదాం నిర్మాణం ఎంతో అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. పాలకుర్తి మండలం కొండాపురం పెద్దతండా (కె) గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌ను ప్రీప్రైమరీ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని కూడా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా విద్యా సౌకర్యాల విస్తరణ అత్యవసరమని పేర్కొన్నారు. పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలోని ప్రముఖ పోతన దేవాలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి పనులు వేగవంతం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అధికారులు చొరవ చూపాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సాంకేతిక సమస్యలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు సమయానికి అందేలా అధికారులు పని చేయాలని సూచించారు.ఎమ్మెల్యే ప్రస్తావించిన ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కిషోర్ ఝా శ్రద్ధగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 06 జూన్ 2026

# తెలంగాణ ఆత్మగౌరవం కోసమే కేటీఆర్

- **మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య**



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** తెలంగాణ ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరంతరం పనిచేస్తున్నాడని తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.కడియం శ్రీహరి అవకాశవాద రాజకీయాలపై తీవ్రంగా మండిపడ్డ రాజయ్య. కేటీఆర్ పై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేటీఆర్ గురించి మాట్లాడే నైతికత కడియం శ్రీహరికి లేదని తెలిపారు.ఏనాడు కూడా తెలంగాణ కోసం ఉద్యమం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి కాదని అన్నారు.జెండా పట్టిన వ్యక్తి కాదు, రెండున్నర సంవత్సరాలలో జై తెలంగాణ అనే పదము కూడా ఆయన నోటి వెంట రాలేదని పేర్కొన్నారు.తెలంగాణ ఆనవాళ్లు తుడిచి వేసే ప్రయత్నం జరుగుతుందని రాజయ్య చెప్పారు. తెలంగాణ హరితహారం పేరిట కేసీఆర్ మొక్కలు నాటితే కనీసం వాటికి నీళ్లు పోయలేని పరిస్థితి ఉందని అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా కేటీఆర్ అని, తెలంగాణ ఉనికి కోసం పనిచేస్తున్న వ్యక్తి అని తెలిపారు.తెలంగాణ అస్తిత్వం కోసం, తెలంగాణ ఆత్మ గౌరవం కోసం పనిచేస్తున్నాడని అన్నారు.

# డీసీసీ బ్యాంకులను రైతులు ఉపయోగించుకోవాలి

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంకును పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు.రైతులు ఆర్థికంగా ఎదగాలని,రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని,ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు సాధించారని,రైతులు డీసీసీబీ బ్యాంకులను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సీఈఓ వజీర్ సుల్తాన్,డీసీసీ మేనేజర్ చుక్క గణేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,పిఏసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి,జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండు కృష్ణ,దేవరుప్పుల, కామారెడ్డి గూడెం సర్పంచ్ లు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,చింత రవి,పిఏసిఎస్ డైరెక్టర్ లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఆయా పార్టీల యువజన నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని జనగాం జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామ సర్పంచ్ పోషాల వెంకన్న ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనగ నిర్వహించారు.గ్రామ ఉప సర్పంచ్ గంగరపు సరిత, వార్డు సభ్యులు తో కలిసి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఓ హెచ్ఆర్ వాటర్ ట్యాంక్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో JMI స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి రాజు, అంగన్వాడీ టీచర్లు, మారి స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, ఆయాలు, గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : బీజేపీ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్నిపరిరక్షించుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు మారం రవికుమార్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పరిపాలన ను పురస్కరించుకొని బిజెపి పాలకుర్తి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. భాజపా మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక పాటిమిది హనుమాన్ దేవాలయ ఆవరణలోమొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించేందుకు బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గత 12 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ, ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తిని పెంపొందించారని కొనియాడారు.మోడీ సంక్షేమ పాలన, పర్యావరణ అనుకూల విధానాలకు మద్దతుగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజు,సీనియర్ నాయకులు దేవసాని కృపాకర్, వేమునూరి శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** భీమదేవరపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలు లావణ్యకు రూ.15 వేల, పిట్టల శిరీషకు రూ.27 వేల, కొదురుపాక పోచయ్యకు రూ.25 వేల, మాచర్ల రజనీకాంత్‌కు రూ.60 వేల, జన్నారపు కుమారస్వామికి రూ.20 వేల విలువైన చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతోనే లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం అందిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొజ్జపురి అశోక్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చితంపల్లి ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారుపాటి గురువారెడ్డి, డబ్బా శంకర్, ఆదరి రవీందర్, చాగంటి వెంకటేశ్వర్లు, పచ్చునూరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





## గౌతమ్ మోడల్ స్కూల్‌లో

# పర్యావరణ దినోత్సవం

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మోతె సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.డి. అహ్మద్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివేకానంద సేవా సమితి ప్రతినిధులు దొంతుల శేఖర్, రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యర్థ ప్లాస్టిక్‌తో తయారు చేసిన 'ఇకోబ్రిక్స్'ను ప్రదర్శించి ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగంపై అవగాహన కల్పించారు. వారి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్య అతిథులు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ మోతె సురేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే పర్యావరణ స్పృహ పెంపొందించడం తమ లక్ష్యమన్నారు. బాధ్యతగల పౌరులుగా ఎదిగి ప్రకృతిని కాపాడాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా వివేకానంద సేవా సమితి తరపున విద్యార్థులు, ఉపాధ్యాయులకు జ్యూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341